APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | గురువారం 1 అక్టోబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 93 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## రబీ పంటల కనీస మద్దతు ధరలు పెంపు

- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- మద్దతు ధర పెంచాక రూ.2,610కు చేరిన క్వింటా గోధుమలు
- ఢిల్లీలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు
- ఢిల్లీ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఏఐ సాయం తీసుకుంటామన్న అశ్వినీ వైష్ణవ్



## రష్యా సైన్యంలో చేరొద్దు.. అది చాలా ప్రమాదకరం!

- భారతీయులకు కేంద్రం తీవ్ర హెచ్చరిక
- డబ్బు ఆశతో ప్రమాదకర మార్గంలో వెళ్లొద్దని సూచన
- పౌరసత్వం వదులుకుని మరీ కొందరు సైన్యంలో చేరుతున్నారని ఆందోళన
- ఇప్పటివరకు 139 మందిని సురక్షితంగా వెనక్కి రప్పించినట్లు వెల్లడి
- మిగిలిన వారిని రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి






## ప్రపంచ శాంతిపైనా ఫోకస్!

- ట్రంప్- మోదీ ఫోన్ సంభాషణ
- వాణిజ్యం నుంచి రక్షణ వరకు కీలక అంశాలపై చర్చ
- ఫోన్‌లో మాట్లాడుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- ద్వైపాక్షిక సహకారం, వాణిజ్య అంశాలపై సమీక్ష
- అంతర్జాతీయ పరిణామాలు, ప్రపంచ శాంతి భద్రతలపైనా చర్చలు!



## యువత మార్పు కోరుకుంటోంది

- యువతకు ఉద్యోగాలే తొలి లక్ష్యం
- క్వాంటమ్ నుంచి ఉద్యోగాల వరకు.. ఏపీ భవిష్యత్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న మంత్రి లోకేశ్
- డీఎస్సీపై ఆరోపణలను కొట్టివేసిన లోకేశ్
- అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు ప్రస్తావన
- పెట్టుబడులకు 3ఎస్ విధానం అనుసరిస్తున్నామని వివరణ

**అమరావతి**

యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్--2026లో సీనియర్ జర్నలిస్టు, ఇండియా టుడే కన్సల్టింగ్ ఎడిటర్ రాజ్‌దీప్ సర్దేశాయ్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. యువత తమను అడుగుతున్నది ఒక్కటేనని.. మరిన్ని ఉద్యోగాలు కల్పించాలని కోరుకుంటున్నారని లోకేశ్ చెప్పారు. అందుకే ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విద్యా పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా- మిగతా3లో

### పేదలందరూ ఆనందంగా ఉంటే అదే

# నిజమైన అభివృద్ధి



- పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం స్వర్ణాంధ్ర సాధనకు తొలి మెట్టు
- అలాంటి అభివృద్ధి సాధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ప్రతి పేదవారికీ గృహకల్పనతో శాశ్వత భద్రత కల్పించడాన్ని బాధ్యతగా తీసుకున్నాం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నాం
- "ఇంటిపట్టా అనేది పేద ప్రజల దశాబ్దాల కల

**అమరావతి**

సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి, నిరంతరం జరగాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని పంటలకు నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌కు రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఏర్పాటు చేసిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. అంతకుముందు చంద్రబాబు వేదికపై ఏర్పాటు చేసిన స్టేజ్‌పై నడిచి ప్రజలకు అభివాదం చేశారు. స్టేజ్‌పై సీఎం వెంట మంత్రులు సత్యకుమార్, మనోహర్ ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో - మిగతా3లో



### ఎన్నికల సంఘం పనితీరుకు నిరసనగా

## 2న 'జైల్ భరో'

- అభిజిత్ దిప్కే పిలుపు
- జైల్ భరో ఆందోళన్ నిరసన కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలు పాల్గొనాలని దీప్కే విజ్ఞప్తి
- అక్టోబర్ 4న తాక్రే సోదరుల భారీ మార్చ్

### సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో ఏపీని ఆదర్శంగా నిలపడమే

# ప్రభుత్వ లక్ష్యం

- పేదలకు గరిష్ఠ ప్రయోజనం.. పాలనపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- సంక్షేమ పథకాల కన్వర్జెన్స్‌తో పేదలకు గరిష్ఠ ప్రయోజనం చేకూర్చాలని సీఎం ఆదేశం
- ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు ఐఐఎం, ఐఐటీల్లో శిక్షణ ఇచ్చే అంశంపై పరిశీలన
- పీ4 కార్యక్రమం పర్యవేక్షణకు సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తరహా వ్యవస్థ ఏర్పాటు
- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచన



**అమరావతి**

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను సమన్వయం చేయడం ద్వారా పేదలకు గరిష్ఠ ప్రయోజనం చేకూరేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పాలనలో నాణ్యత, పారదర్శకతను పెంపొందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా ఐఐఎం, ఐఐటీల వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో శిక్షణ ఇప్పించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం 'పేదల సేవలో – సంక్షేమ కార్యక్రమాల కన్వర్జెన్స్' అనే అంశంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన - మిగతా3లో




## ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం

- దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు
- అక్టోబర్2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' యాత్ర
- సీఈసీ రాజీనామా చేయాలని నేతల డిమాండ్
- ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసిన ఇండీ కూటమి
- అక్టోబర్ 6న ఈసీ కార్యాలయం వరకు విపక్ష ఎంపీల ప్రదర్శన
- సర్ ప్రక్రియకు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసిన కూటమి

### ఏపీలో సర్ గడువు

# పొడిగింపు

- అధికారులకు కీలక ఆదేశాలు
- అక్టోబర్ 10 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం
- అక్టోబర్ 16న తుది ఓటర్ల జాబితా ప్రచురణ
- అర్హులైన ఏ ఒక్క ఓటరు మిగిలిపోకూడదనే ఈ నిర్ణయం
- కొత్త తేదీలపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశం



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమ గడువును భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, తుది ఓటర్ల జాబితాను 2026 అక్టోబర్ 16న ప్రచురించనున్నారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ ప్రక్రియ అక్టోబర్ 9న పూర్తి కావాల్సి ఉండగా, తాజాగా మరో వారం పాటు గడువు పెంచడం గమనార్హం. కొత్త షెడ్యూల్ ప్రకారం, ఓటర్ల జాబితాపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కార గడువును అక్టోబర్ 10 వరకు పొడిగించారు. ఈ గడువులోగా వచ్చిన అన్ని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఈసీ ఆదేశించింది. - మిగతా3లో

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


## క్రీడలకు అణువుగా ఇండోర్ స్టేడియం..!!

......ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసంపూర్తిగా ఉన్న స్టేడియం భవనాన్ని పరిశీలించిన మంత్రి

....ఇండోర్ స్టేడియం భవన నిర్మాణాలను పరిశీలన

...క్రీడా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది

......రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.



# కేసుల్లో జాప్యం వద్దు..!!







....ఎస్సీ, ఎస్టీ ల సమస్యలు పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

.....జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

....రెవెన్యూ అధికారులు ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

.....ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

.....ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలి

.....ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

**అనంతపురం, సెప్టెంబర్ 30 తెలుగు స్వరం.**

జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ల సమస్యలు పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధ్యక్షతన జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఎస్సీ ఎస్టీల సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి ఎస్సీలకు ఎక్కడా అన్యాయం జరగకుండా చూడాలన్నారు. ఎస్సీల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు.పోలీస్, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా పోలీసులతోపాటు సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...రెవెన్యూ అధికారులు ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎంతోమంది ఎస్సీలకు చెందిన పేదలు వున్నారు వీరికి సంబంధించిన భూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గాల వారీగా రివ్యూ నిర్వహించి ఎస్సీల భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. చిన్నచిన్న భూ సమస్యలు అధికారులు పరిష్కరించినట్లయితే బాధితులు ఎటువంటి గొడవలకు దిగే అవకాశం ఉండదన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.... ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా అధికారులు పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ..

జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎలాంటి పక్షపాతం, జాప్యం లేకుండా విచారణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమ దృష్టికి తీసుకురావాలని సభ్యులను కోరారు. పలువురు డివిఎంసి సభ్యులు మాట్లాడుతూ.... జిల్లాలో డప్పు కళాకారులకు ఇచ్చే విధంగా ఉరుముల కళాకారులకు కూడా పెన్షన్ మంజూరు చేయాలన్నారు. నెలలో ఒకరోజు ఎస్సీ, ఎస్టీ పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించాలి. జిల్లాలో కొన్నిచోట్ల ఎస్సీలను దేవాలయాలలోకి ప్రవేశింపచేయలేదు ఈ సమస్య పరిష్కరించాలి.అంబేద్కర్ గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు అన్ని - మిగతా3లో

## పౌర హక్కుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత..!!

....పి. సడ్లపల్లిలో ఘనంగా 'పౌర హక్కుల దినోత్సవం'

....ఆడపిల్లలకు ఉన్నత విద్యనందించాలి, వ్యసనాలకు దూరంగా ఉండాలి

...జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్




**లేపాక్షి,సెప్టెంబర్,30: తెలుగు స్వరం**

ప్రజలందరూ తమ పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో సమానత్వం, న్యాయం అందించడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.బుధవారం లేపాక్షి మండలం, పి. సడ్లపల్లి గ్రామంలో నిర్వహించిన "పౌర హక్కుల దినోత్సవం" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడంతో పాటు సామాజిక సమానత్వాన్ని పెంపొందించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. - మిగతా3లో

## చెరువుల్లో మట్టి తోడేస్తున్న....

# తోడేళ్ల తొండం..!!

రవాణాను అడ్డుకోబోయిన ఇరిగేషన్ అధికారిని బెదిరించిన... హైవే కాంట్రాక్ట్ అనుచరులు..??

రవాణా దారుల తీరు కు భయపడి...అర్ధరాత్రిలో 100 ఫిర్యాదు చేసిన స్పందన కరువు.

అనుమతులు శూన్యం... అడిగేది ఎవరంటూ యదేచ్ఛగా రవాణా.

వ్యవసాయ రైతులకు శాపంగా... మట్టు లోతు గుంతలు.

నార్సింపల్లి చెరువులో.. 2 హిటాచీలు 12 టిప్పర్లతో అక్రమ మట్టి రవాణా.

అడ్డుకున్న రైతులు.... పనులు ఆపేసిన తాసిల్దారు.

మట్టి రవాణా దారుల బరితెగింపుకు... వెనక ఉన్న అదృశ్య శక్తులు ఎవరు.



**గోరంట్ల సెప్టెంబర్ 30 తెలుగు స్వరం.**

హైవే నిర్మాణ పనుల పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ పొలాల మధ్య ఉన్న చెరువులో అక్రమ మట్టి రవాణాకు బరితెగించారు కాంట్రాక్టర్లు.ఈ అక్రమ రవాణా నడుకుపోయిన ఇరిగేషన్ శాఖ అధికారులు సైతం బెదిరించిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఇలాంటి సంఘటన గోరంట్ల మండలంలోని నార్సింపల్లి చెరువులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గత రెండు రోజులుగా నార్సింపల్లి చెరువు సమీపంలో హైవే రోడ్డు పనులు చేస్తున్న ఓ కాంట్రాక్టర్ ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ - మిగతా3లో

## పౌర హక్కుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత..!!

-మొదటిపేజీ తరువాయి

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. రోజులు పూర్తి కంప్యూటర్ యోగమని, అందుచేత ఇళ్లలోని పిల్లలందరినీ తప్పనిసరిగా చదివించాలని సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లలకు 18 సంవత్సరాల వయసు వచ్చే వరకు వారికి ఇష్టమైన సబ్జెక్టులలో ఉన్నత విద్యను అందించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక ప్రత్యేక పథకాలు, సబ్సిడీలను ప్రవేశపెట్టిందని తెలిపారు. మీావీజులకు కుటీర / చిన్న తరహా పరిశ్రమల కై రాయితీతో పాటు, తక్కువ వడ్డీకే సులువైన వాయిదాల పద్ధతిలో రుణాలు లభిస్తాయని చెప్పారు. పెద్ద పరిశ్రమలే కాకుండా గృహ ఆధారితంగా చిన్న పిండి మిల్లులు, చిక్కీ తయారీ వంటి స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఉపాధి హామీ పథకాలకు సంబంధించిన సందేహాల నివారణకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ఇదే సందర్భంలో వ్యసనాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ.. మద్యపానానికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తీవ్ర మద్యపాన వ్యసనం ఉన్నవారి కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్స అందించే డి-ఎడిక్షన్ సెంటర్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే సమాజంలో గంజాయి విక్రయాలు లేదా అక్రమ వినియోగం వంటి చట్టవ్యతిరేక చర్యలు కనిపిస్తే వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచి తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## చెరువుల్లో మట్టి తోడేస్తున్న.... తోడేళ్ల తొండం..!!

-మొదటిపేజీ తరువాయి





మట్టి మాఫియా తరహాలో అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. చెరువులో అక్రమం మట్టి రవాణా జరుగుతోందన్న సమాచారం మేరకు ఇరిగేషన్ శాఖ అధికారి వాహనాలను అడ్డుకోపోతే రవాణా ఆపేది లేదని అడ్డుస్తే మీరే ఇబ్బంది పడతారని తరహాలో బెదిరించడం కలకలం రేపుతోంది. అయితే ఈ సందర్భంలో సంబంధిత అధికారి భద్రత కోసం 100 కీ కాల్ చేసి ఫిర్యాదు చేసిన ప్రతిస్పందన లేకుండా పోవడంతో ఆ ప్రాబ్లం నుంచి వెళ్ళిపోవాల్సి వచ్చిందని అధికారి ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. నార్సింపల్లి చెరువులో యదేచ్ఛగా అక్రమ మట్టి రవాణా చేస్తున్న సంఘటనపై ఆ ప్రాంత రైతులు పెద్ద ఎత్తున చెరువు వద్ద కు చేరుకొని రవాణాను అడ్డుకున్నారు. రైతులకు మద్దతుగా చెరువు నది పరివాహక ప్రాంత పెద్దలు నార్సింపల్లి రఘురాం రెడ్డి, బాలనగర్ పల్లి పోతుల రామకృష్ణారెడ్డి తదితరులు మద్దతుగా నిలుస్తూ అక్కడి వాస్తవ విషయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతుల ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న తాసిల్దార్ మధు నాయక్ వాస్తవ పరిస్థితులను గమనించి మీకు ఎలాంటి పర్మిషన్ లేదని చెరువులో నిబంధనలకు విరుద్ధంగా దాదాపు 15 అడుగుల గోతులు తవ్వారని దీనివల్ల సమీప ప్రాంత ప్రజలకు పశువులకు ప్రమాదం సంభవించే అవకాశం ఉందని వెంటనే పనులు ఆపేయాలని ఆదేశించారు. ఇప్పటికే లోతుగా తవ్వినబోతులను సగానికి పైగా మట్టితో పూడ్చేయాలని ఆదేశిస్తూ రెవిన్యూ సిబ్బందిని అక్కడ నియమించారు. హైవే నిర్మాణానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చిన్నపాటి కంకర రాళ్లతో కూడిన మట్టిని వాడాల్సి ఉండగా డబ్బు ఆదా చేసుకున్నందుకు వక్రమార్గాన్ని ఎన్నుకొని చెరువు మట్టిని హైవే పనులకు వాడుతున్నట్టు తెలుస్తోంది. చెరువులో వాస్తవ పరిస్థితులను గమనించిన తాసిల్దార్ మధు నాయక్ ఎట్టి పరిస్థితులోనూ మీకు అనుమతులు ఇచ్చే పరిస్థితి లేదని మీరు వెంటనే హైవేకు సరిపడా మట్టి ఉన్న కొండ ప్రాంతాన్ని ఎంచుకొని అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని ఆయన తెలిపారు. మండల తాసిల్దార్ మరియు పాత్రికేయులు వస్తున్నారని సమాచారం తెలుసుకున్న అక్రమ మట్టి రవాణా దారులు అక్కడ నుంచి ఉడాయించిన సంఘటన చోటుచేసుకుంది.

## క్రీడలకు అణువుగా ఇండోర్ స్టేడియం..!!

లిఉరవకొండ, సెప్టెంబర్ 30 తెలుగు స్వరం.

ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసంపూర్తిగా ఉన్న స్టేడియం భవనాన్ని బుధవారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ బుధవారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు .జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో కలిసి ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్టేడియం, అలాగే అసంపూర్తిగా ఉన్న భవనాన్ని పరిశీలించారు.
స్టేడియం ప్రస్తుత పరిస్థితి, అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులు, క్రీడాకారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రీడా రంగానికి అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచి, యువతకు మరింత ప్రోత్సాహం అందించే దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. ఉరవకొండ ప్రాంతంలో క్రీడాకారులకు మెరుగైన వసతులు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా, స్టేడియం నిర్మించడం జరిగిందన్నారు. యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసి, గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో స్టేడియాన్ని పరిశీలించామన్నారు. కావున అధికారులు స్టేడియం లో జరుగుతున్న పనులు తృతీయ గతన పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులు వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇండోర్ స్టేడియంలో 2017 సంవత్సరంలో పనులు ప్రారంభమయ్యాయని కానీ గత ప్రభుత్వంలో పనులను చేపట్టకుండా పూర్తిగా నిలిపి వేశారన్నారు. ఇప్పుడు పునర్నిర్మాణం చేపట్టేందుకు ఇండోర్ స్టేడియం భవన నిర్మాణాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్.ఎం. మంజుల, క్రీడా ప్రాధికార సంస్థ డీఈ, క్రీడా శిక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో ఏపీని ఆదర్శంగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

జూమ్ వేదికగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రతి పేద కుటుంబానికి సగటున 4 నుంచి 5 పథకాలు అందుతున్నాయని, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం వంటి పథకాలన్నింటినీ సమన్వయం చేసి లబ్ధిదారులకు మరింత అండగా నిలవాలని సూచించారు. పేదరికం, ఆర్థిక అసమానతలు లేని నియోజకవర్గాలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. పీ4 (ప్రజలు-ప్రభుత్వం-ప్రైవేటు భాగస్వామ్యం) మోడల్ అమలు తీరును నిరంతరం పర్యవేక్షించాలని, ఇందుకోసం సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే 11 లక్షల బంగారు కుటుంబాలకు మార్గదర్శకులు పీ4 కార్యక్రమం కింద చేయూతనిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పాలనలో సాంకేతికతను జోడించడం ద్వారా పౌర సేవలను మరింత సులభతరం చేయవచ్చని సీఎం పేర్కొన్నారు. సేవలను సమర్థంగా అందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులతో పాటు ప్రతి ఉద్యోగికి కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టర్లు, నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని, తమ ప్రభుత్వం పొలిటికల్ గవర్నెన్స్‌కే అత్యంత ప్రాధాన్యమిస్తుందని స్పష్టం చేశారు.
డ్వాక్రా మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం 'స్వయం బ్రాండ్'ను ప్రోత్సహిస్తున్నామని, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. పల్లె పండుగ-3.0 ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు కల్పించబడతాయని, అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత తప్పనిసరి అని ఆదేశించారు. ఏటా అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో 'స్వచ్ఛాంధ్ర అవార్డులు' ప్రదానం చేయనున్నట్లు ప్రకటించారు. ద్రవ్యోల్బణ భారం ప్రజలపై పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రైతు బజార్లలో తక్కువ ధరకు ఉల్లిని అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఆదర్శంగా నిలపడమే తమ అంతిమ లక్ష్యమని, ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని సీఎం పిలుపునిచ్చారు.

## పెనుకొండలో అంగన్వాడీ సిబ్బందిని సన్మానించిన టీడీపీ నాయకులు

### అంగన్వాడీ సేవలు అభినందనీయం: శ్రీరాములు





**పెనుకొండ సెప్టెంబర్ 30 తెలుగు స్వరం:** పెనుకొండ ×జణూ అర్బన్ సెక్టార్ ఆధ్వర్యంలో బీటీఆర్ కాలనీ అంగన్వాడీ భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న వివిధ సేవలను ప్రజలకు వివరించారు. పీఎంఎంవీవై, టహెచ్ఆర్, గ్రోత్ మానిటరింగ్, ప్రీ-స్కూల్ విద్య, పోషణ అభియాన్ ద్వారా అందుతున్న సేవలతో పాటు సమతుల్య ఆహారం, తల్లిపాల ప్రాముఖ్యత, చిన్నారుల ఆరోగ్యం, పోషణపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్య, సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను అభినందిస్తూ అంగన్వాడీ టీచర్లు, ఆయాలను ఎన్డీయే కూటమి నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో ధనలక్ష్మి, టీడీపీ పట్టణ కన్వీనర్ శ్రీరాములు, నాయకులు చెంద్రాయుడు, సలీం బాషా, బోయ సోము, లక్ష్మీదేవి, కుమారి, బీజేపీ నాయకులు రామాంజనేయులు, రవి, హనుమంతు, మమత, ముత్యాలమ్మ, అంగన్వాడీ టీచర్లు, బీటీఆర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పెనుకొండ మెయిన్ రోడ్డులో జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభం

### పనులను పరిశీలించిన టీడీపీ కన్వీనర్ శ్రీరాములు



పెనుకొండ సెప్టెంబర్ 30 తెలుగు స్వరం: పెనుకొండ పట్టణంలోని మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. మంత్రి సవితమ్మ సూచనల మేరకు మెయిన్ రోడ్డులోని నూతన యూనియన్ బ్యాంక్ సర్కిల్ నుంచి ఊరువాకిలి ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలోని కోటగోడ వరకు రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందస్తుగా జంగిల్ క్లియరెన్స్ పనులను మున్సిపల్ సిబ్బంది ప్రారంభించారు. రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు అవసరమైన ప్రాంతాన్ని సిద్ధం చేసేందుకు చెట్లు, పొదలు తదితరాలను తొలగించే పనులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పనులు పూర్తయిన అనంతరం రహదారి సౌకర్యాలు మెరుగుపడి, పట్టణంలోని ట్రాఫిక్ రద్దీ కొంతమేర తగ్గే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం పార్టీ పట్టణ కన్వీనర్ శ్రీరాములు, పార్టీ నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ



**సోమందేపల్లి, సెప్టెంబర్30, తెలుగు స్వరం :** మండలం లోని గుడిపల్లి లోని రూ .60 లక్షల నిదులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి బుధవారం రాష్ట్ర సగర, ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, టీడీపీ మండల కన్వీనర్ వెంకటేష్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ నూతన సీసీ రోడ్డు, డ్రైనేజీ భూమి పూజ చేసి పనులు ప్రారంభించామన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులు, అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ సిద్దలింగప్ప, రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, జనసేన పార్టీ నాయకులు నాగరాజు, పంచాయతీ నాయకులు రంగప్ప, కడపల్లి వెంకటరమణప్ప, నరసింహులు, చలపతి గ్రామస్థులు పాల్గొన్నారు.

## కేసుల్లో జాప్యం వద్దు..!!

-మొదటిపేజీ తరువాయి

మౌలిక వసతులు కల్పించాలి. గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు సక్రమంగా నెల నెల జీతాలు ఇవ్వాలి. ఎస్సీ మహిళలు అత్యాచారానికి గురైతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి పరిహారం ఇవ్వాలని డివిఎంసి సభ్యులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా గత సమావేశంలో వచ్చిన అంశాలు యాక్షన్ టేకెన్ రిపోర్టుపై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ అధికారులు, డివిఎంసి సభ్యులు చిన్నపెద్దన్న, గడ్డం ముత్యాలప్ప, వెంకటేష్, తిరుపాల్, ముసలయ్య, కృష్ణమూర్తి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరూ ఆనందంగా ఉంటే అదే నిజమైన అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి




జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తున్నామని చెప్పారు. ఇవాళ 26,401 మందికి పట్టాలు ఇస్తున్నట్లు వివరించారు. ఇటీవల విశాఖలో, మంగళగిరిలో ఇళ్లపట్టాలు ఇచ్చామని అన్నారు. మొత్తం 60 వేల మందికి పట్టాలు ఇచ్చామని, దీని విలువ సుమారు రూ.52 వేల కోట్లని వెల్లడించారు. తద్వారా ఒక్కొక్కరికీ సగటున రూ.50 లక్షల నుంచి రూ.కోటి లబ్ధి చేకూర్చామని వివరించారు.
"ఇంటిపట్టా అనేది పేద ప్రజల దశాబ్దాల కల. ఇంటిపట్టాల కోసం కొందరు 40, 50 ఏళ్లపాటు ఎదురుచూశారు. గతంలో ఎందరో ప్రయత్నాలు చేసినా పట్టాలు మాత్రం ఇవ్వలేదు. 707 ఎకరాల్లో ఉన్న స్థలాలకు ఇంటి పట్టాలిస్తున్నాం. వారసత్వంగా వస్తున్న మీ ఇంటిని అమ్ముకోవద్దు. సొంతింట్లో, భద్రంగా ఉండాలనేది ప్రతి పేదవాడి చిరకాల కోరిక. ఇంటిపట్టాల విషయంలో 120 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపాం. ఇవాళ పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరుగుతోంది. పేదవాళ్లు ఆనందంగా ఉండటమే నిజమైన అభివృద్ధి. అభ్యంతరం లేని ప్రతిచోటా పేదలకు ఇళ్లపట్టాలు ఇస్తున్నాం. పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం స్వర్ణాంధ్ర సాధనకు తొలి మెట్టు. పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే మూడు పార్టీలు కలిశాం. గత ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది. "
'కొందరు నేతలు మీ భవిష్యత్?తో ఆటలు ఆడుకున్నారు. గత సర్కార్ భూ సర్వే పేరుతో ప్రతి ఊరిలో వివాదాలు సృష్టించింది. మీ ఆస్తులపై, మీ పాస్‌బుక్‌లపై వారి బొమ్మలు వేసుకున్నారు. మేం మాత్రం ప్రభుత్వ రాజముద్రతో పట్టాలు ఇస్తున్నాం. గొడ్డలి పార్టీ ఇంటిపట్టాలు ఇవ్వవద్దని అంటోంది. నేను ఏ పార్టీకీ భయపడను. ఇంటిపట్టాలు ఇస్తూనే ఉంటాం. వైఎస్సార్సీపీ పాలనకు, కూటమి ప్రభుత్వ పాలనకు తేడా గమనించాలని' చంద్రబాబు పేర్కొన్నారు.
పట్టిసీమ కట్టకుండా వైఎస్సార్సీపీ నేతలు అడ్డుపడ్డారని చంద్రబాబు విమర్శించారు. ఎవరు అడ్డుపడినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా పట్టిసీమ పూర్తి చేశామన్నారు. పట్టిసీమతో 50 టీఎంసీల నీరు కృష్ణా డెల్టా, విజయవాడకు ఇచ్చామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా 75 టీఎంసీల నీరు సముద్రంలోకి పోతున్నాయని తెలిపారు. వచ్చే మార్చి నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం కుడికాలువ ద్వారా త్వరలోనే నీళ్లు ఇస్తామని అన్నారు. మనం బాగుండాలి, పొరుగువాళ్లు కూడా బాగుండాలని కోరుకుంటామని చెప్పారు. గోదావరి-కావేరి అనుసంధానం జరిగితే దక్షిణాదిలో నీటికి కొరతే ఉండదని చంద్రబాబు వెల్లడించారు.
'వైకుంఠపురం, చోడవరం బ్యారేజ్‌లు వస్తాయి. ఈ బ్యారేజ్‌లు పూర్తయితే విజయవాడకు తాగునీటి ఇబ్బందే ఉండదు. రైల్వే బ్రిడ్జి, ప్రకాశం బ్యారేజ్ మధ్య మరో వంతెన వస్తుంది. ఒక్క కియా ప్రాజెక్టు అనంతపురం జిల్లాలో అనేక మార్పులు తెచ్చింది. వెలిగొండ ప్రాజెక్టు మార్కాపురం జిల్లాలో మార్పులు తెస్తోంది. అల్లూరి ఎయిర్‌పోర్ట్ విజయనగరం జిల్లా అభివృద్ధికి తోడ్పడుతోంది. అనేక కష్టాలు అధిగమించి వికాసం వైపు అడుగులు వేస్తున్నాం. వచ్చే పాతికేళ్లలో మనం వేసే ప్రతి అడుగూ చాలా కీలకం. స్వర్ణాంధ్ర సాధనలో మాకు ప్రజల మద్దతు కావాలి. ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు కష్టపడతాం. మా ప్రభుత్వ కార్యక్రమాలు చూడాలని, అండగా నిలవాలని' చంద్రబాబు కోరారు.
"ప్రతి లబ్ధిదారుడికీ ఒకటో తేదీనే పింఛన్ ఇస్తున్నాం. స్త్రీశక్తి కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మా మహిళల కోసం భవిష్యత్?లో ఏసీ బస్సులే కొంటాం. గత సర్కార్ కరెంట్ ఛార్జీలు పెంచి, పేదలపై భారం వేసింది. మేం వచ్చాక మూడేళ్లుగా కరెంట్ ఛార్జీలు పెంచలేదు. అన్న క్యాంటీన్ ద్వారా రూ.5కే పేదవాడికి భోజనం పెడుతున్నాం. పేదవాడు ఆకలితో ఉండకూడదనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ప్రజల ఖర్చులు తగ్గాలి, ఆదాయం పెరగాలి. పీ-4 విధానం తెచ్చాం, పేదలను దత్తత తీసుకునేలా చేశాం."
అమరావతికి ఘనమైన చరిత్ర ఉందని చంద్రబాబు వివరించారు. ఇందుకోసం రైతులు భూములు త్యాగం చేశారని గుర్తుచేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎన్నో రకాలుగా అమరావతిని అడ్డుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అమరావతి అన్నారు, విశాఖ అన్నారు, ఇప్పుడు మావిగన్ అంటున్నారని' మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసిన రాజధాని అభివృద్ధిని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన రఘువీర రెడ్డి




**సోమందేపల్లి,సెప్టెంబర్ 30, తెలుగు స్వరం::** కర్ణాటక లోని దేవనహళ్లి వద్ద సెప్టెంబర్19 జరిగిన రోడ్డు ప్రమాదం లో సోమందేపల్లి కి చెందిన చంద్రశేఖర్ రెడ్డి భార్య సౌమ్య రెడ్డి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం మాజీ మంత్రి, డబ్ల్యూ సీసీ మెంబర్ రఘువీర రెడ్డి కుటుంబం సభ్యులను పరామర్శించారు, మీ కుటుంబం కి అండగా ఉంటా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు కేటీ శ్రీధర్, మాజీ సర్పంచ్ విశ్వనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు పెనుకొండ నియోజకవర్గంలో మంత్రి సవిత పర్యటన

**మంత్రి పర్యటనను విజయవంతం చేయండి -- శ్రీరాములు**



**పెనుకొండ, సెప్టెంబర్ 30 తెలుగు స్వరం:** రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత గురువారం పెనుకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు టీడీపీ కన్వీనర్ శ్రీరాములు తెలిపారు. ఉదయం 7.30 గంటలకు పెనుకొండ మున్సిపాలిటీ 21వ వార్డు ఆల్విన్ కాలనీలో నిర్వహించే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అదే వార్డులో రూ.26 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తారు. ఉదయం 9.30 గంటలకు పరిగి మండలం మోద పంచాయతీ ఆనందపాళ్యం గ్రామంలో నిర్వహించే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మోద నుంచి ఆనందపాళ్యం వరకు రూ.75 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తారు. ఉదయం 11 గంటలకు పుట్టగూర్లపల్లి గ్రామంలో రూ.49 లక్షలతో పూర్తిచేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు శాసనకోట నుంచి బాలిరెడ్డిపల్లి వరకు రూ.కోటి నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేయనున్నారు. మంత్రి పర్యటనలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మంత్రి కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

## బీడీ కార్మికుల సంక్షేమానికి రూ.25 లక్షల ప్రకటించిన నిసార్ యాసిన్....





**కదిరి, నంబులపూలకుంట సెప్టెంబర్ 30, తెలుగు స్వరం (బ్యూరో)** కదిరి పట్టణంలోని స్థానిక షాలిమార్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం బీడీ కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం మరియు వారి కుటుంబాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని సిమ్స్ హాస్పిటల్ ఎండి బాదల్ నిసార్ యాసిన్ ఖాన్ రూ. 25 లక్షల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. వారి కుటుంబాలలో ఆడబిడ్డ వివాహానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం,వారి కుటుంబాలలో దురదృష్టవశాత్తు కుటుంబ సభ్యులు దూరమైతే వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం, వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఉచిత కంటి ఆపరేషన్లు మరియు ఉచిత వైద్య సహాయం అందిస్తారని, విద్య పరంగా కూడా ధనవంతు సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. వారు బీడీ కార్మికుల యొక్క సమస్యలను తెలుసుకొని తనవంతుగా దేవుడు తనకిచ్చిన దానిలో కొంత భాగాన్ని వారి సంక్షేమం కోసం వెచ్చిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు బీడీ కార్మికులు తమ యొక్క సమస్యలను వారికి తెలియజేశారు. అందులో కొన్నింటిని సత్వర పరిష్కారానికి హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సేవా కార్యక్రమంలో భారీగా హాజరైన బీడీ కార్మికులు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడలకు రూ.8 కోట్ల నిధులు కోరిన మంత్రి సవిత



**పెనుకొండ సెప్టెంబర్ 30 తెలుగు స్వరం:** పెనుకొండ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీ గోడల నిర్మాణానికి రూ.8 కోట్ల సామాజిక బాధ్యతా నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత హిందుస్థాన్ పెట్రోలియం సంస్థ అధికారులను కోరారు. కడపలోని రహదారులు, భవనాల అతిథి గృహంలో బుధవారం హిందుస్థాన్ పెట్రోలియం సంస్థ ప్రాంతీయ అధికారి మన్మథరావు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహరీ గోడలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల భద్రత, పాఠశాలల పరిరక్షణతో పాటు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కోసం ప్రహరీ గోడల నిర్మాణం అవసరమని మంత్రి వివరించారు. ఇందుకోసం రూ.8 కోట్ల సామాజిక బాధ్యతా నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి విజ్ఞప్తిపై హిందుస్థాన్ పెట్రోలియం సంస్థ అధికారులు సానుకూలంగా స్పందించి, నిధుల కేటాయింపు ప్రతిపాదనను పరిశీలిస్తామని తెలిపారు.

## రీ సర్వే ప్రక్రియ వేగవంతం కావాలి జెసి మౌర్య భరద్వాజ్....

**రీ సర్వేలో రైతులభూమి వివరాలను రికార్డులలో తప్పిదం చేయరాదని రెవిన్యూ సిబ్బందికి ఆదేశించిన సంయుక్త కలెక్టర్....**





**నంబులపూలకుంట, సెప్టెంబర్ 30, తెలుగు స్వరం (బ్యూరో)** ప్రభుత్వం ప్రతి రైతు భూమి హద్దులు పక్కాగా ఉండాలని ఉద్దేశ్యముతో రి సర్వే కార్యక్రమం ప్రవేశపెట్టిందని రీ సర్వే గ్రామాల్లో రైతులభూమి , హద్దులు సర్వేర్లు తప్పులు లేకుండా రైతుల వివరాలను రికార్డులలో పొందుపరచాలని జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్ రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ బుధవారం గౌకనపల్లి, రెవిన్యూ గ్రామంలోమర్రి కొమ్మ దీన్నే సందర్శించారు, దీంతోపాటు వంక మద్ది రీ సర్వే పై రికార్డులను తాహసిల్దార్ కార్యాలయంపరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న తహసిల్దార్ కార్యాలయ పనులను జెసి పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మండలంలో రిసర్వేలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా రైతు వివరాలు ఉండాలని ఆర్డిఓ కళావతికి, తాహసిల్దార్ లక్ష్మమ్మకు పలు సూచనలు చేశారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా పరిష్కార వేదిక లో సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను పరిష్కార విషయము తదితర వంటి సమస్యల పైన జేసీ ఆరా తీశారు. మర్రి కొమ్మ దీన్నే రెవిన్యూ గ్రామంలో సోలార్ పార్క్ ఏర్పాటు విషయంలో రైతుల అభిప్రాయాలతో భూములు అప్పగించే వారి వివరాలను డిప్యూటీ తాహసిల్దార్ దేవేంద్ర నాయక్ తో అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. తాహసిల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏల చేపట్టిన దీక్ష కార్యక్రమం నుంచి వీఆర్ఏలు కలిసిజెసి వద్దకు చేరుకొని వారి డిమాండ్లపై వినతి పత్రం ద్వారా తెలియజేశారు.

## పెనుకొండలో ఆర్పీలతో మెప్మా సీఈవో సమావేశం

**డ్వాక్రా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి--- శ్రీరాములు**



**పెనుకొండ, సెప్టెంబర్ 30 తెలుగు స్వరం:** మహిళా సంఘాల బలోపేతం, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మెప్మా సీఈఓ సాధికాభాను తెలిపారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్పీలతో ఆమె బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాల పనితీరు, మహిళల ఆర్థిక పురోగతి, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంఘాలకు అందిస్తున్న ఆర్థిక సహకారం, రుణ సదుపాయాలను ఆర్పీలకు వివరించారు. టీడీపీ కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ.. ఒక్కో డ్వాక్రా సంఘానికి రూ.10 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పథకాలు అర్హులైన మహిళలకు చేరేలా ఆర్పీలు చురుగ్గా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, ఆర్పీలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా- మంత్రి సవిత




**పెనుకొండ సెప్టెంబర్ 30 తెలుగు స్వరం:** పెనుకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితను పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. తమ ప్రాంతాల్లో నెలకొన్న వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు అందజేసిన వినతిపత్రాలను మంత్రి సవిత పరిశీలించారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చే వినతులను ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## యువత మార్పు కోరుకుంటోంది

-మొదటిపేజీ తరువాయి

మారుస్తున్నామని, వివిధ రంగాల్లో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు పెంచుతున్నామని చెప్పారు.

**జెన్-జీ మార్పు కోరుకుంటోంది**

కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా యువతలో కొత్త మార్పు కనిపిస్తోందని లోకేశ్ అన్నారు. వ్యవస్థలో మార్పులు రావాలని కోరుకుంటున్న యువత ఒక వర్గంగా ముందుకు వస్తోందని చెప్పారు. యువతతో కలిసి సమస్యలకు పరిష్కారాలు వెతకడం తనకు ఉత్సాహాన్నిస్తోందన్నారు.

**డీఎస్సీపై ఆరోపణలు.. సర్టిఫికెట్లపై క్లారిటీ**

ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించామని లోకేశ్ తెలిపారు. క్రీడా కోటాలో ఎంపికైన విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలే జారీ చేశారని చెప్పారు. ఈ అంశంపై కోర్టు, సీబీఐ దర్యాప్తు కోరినా.. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

**అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్**

## పెనుకొండ కమిషనర్ సతీష్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



**పెనుకొండ సెప్టెంబర్ 30 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్ జన్మదినం సందర్భంగా టీడీపీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. సతీష్‌కుమార్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీరాములు, దత్తాత్రేయ, కౌన్సిలర్లు సప్తగిరి, హనుమంతు, కరెంట్ శ్రీనివాసులు, పులుగూర శ్రీనివాసులు, కరికర ఖన్నా, చంద్ర, హరి తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన సదస్సు



**అమరాపురం సెప్టెంబర్ 30 తెలుగు స్వరం.** మండల పరిధిలోని ఉదుగురు గ్రామం నందు మరుగుదొడ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఆర్ వై డి టి ఆధ్వర్యంలో మరుగుదొడ్ల నిర్మాణానికి శానిటేషన్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయలసీమ డెవలప్మెంట్ ట్రస్ట్ మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి వారికి బాత్రూం మరియు టాయిలెట్ సౌకర్యం కల్పించేందుకు శానిటేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ వై డి టి నిరంజన్ రెడ్డి,ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ రామాంజినేయులు,అర్. డి. లిమల్లికార్జున్ ,ఎపిసి మీనాక్షి, సిఓనరసింహమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలమని, బహిరంగ మలవిసర్జన వల్ల వచ్చే వ్యాధులను వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి నిర్మించి ఇవ్వడానికి ట్రస్ట్ కృషి చేస్తుందని తెలిపారు. లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల నెట్ వర్క్ లీడర్ శంకర్లిగ్రామ కమిటీ సభ్యులు, మంజు,ప్రదీప్,వీరేశ్,చిదానంద. మహిళా సంఘాల నాయకులు జ్యోతి,మంజమ్మ,భాగ్యమ్మ,భీమక్కమరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వైద్యశాలలో రోగులకు పాలు, బ్రెడ్డు పంపిణీ



**సోమందేపల్లి సెప్టెంబర్ 30 తెలుగు స్వరం:** మండల పరిధిలోని నల్గొండ రాయిని పల్లి కి చెందిన టీడీపీ యువ నాయకుడు హరికృష్ణ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా జరుపులున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి ఓంకార్ సమక్షంలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తన తోటి మిత్రులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు వైద్య ఆరోగ్య పరిక్షలు



**సోమందేపల్లి, సెప్టెంబర్, 30, తెలుగు స్వరం:** పంచాయతీ కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ తెలిపారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో బుధవారం వైద్యాధికారి ఓంకార్ ఆధ్వర్యంలో కార్మికులకు బీపీ, షుగర్, హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించారు. కార్మికుల భద్రత కోసం గ్లౌజులు, జాకెట్లు, మాస్కులను పంపిణీ చేశారు. కార్మికులు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డీవీ ఆంజనేయులు, కన్వీనర్ వెంకటేశ్, మాజీ కన్వీనర్ సిద్ధలింగప్ప, రామకృష్ణ, ఆకుల రమణ, జనసేన మండల కన్వీనర్ జబి ఉల్లా, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, జనసేన నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకులు రవీంద్ర, శ్యామలమ్మ, సి హెచ్ ఓ జయలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881